# బీజేపీ నేతకు 'ఫుట్‌బాల్' గిఫ్ట్ ఇచ్చిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

తెలంగాణ బీజేపీ లో మరోసారి లుకలుకలు బయటపడ్డాయి. పార్టీలోని కొందరు నేతలు తీరు పట్ల ఆ పార్టీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. బహిరంగంగానే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కమలం పార్టీలో తనను ఫుట్‌బాల్ ఆడుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే పార్టీలోని ఓ నేతకు ఫుట్‌బాల్ గిఫ్ట్‌గా ఇచ్చి.. తన నిరసనను వ్యక్తం చేశారు. ఇటీవలె బీజేపీ కార్యకర్తల గురించి కొండా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపగా.. తాజాగా మరోసారి ఆయన వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీలో తనను కొందరు వ్యక్తులు కావాలని టార్గెట్ చేశారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది.

తెలంగాణ బీజేపీ రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి చంద్రశేఖర్ తివారీకి మంగళవారం ఫుట్‌బాల్ గిఫ్ట్‌గా ఇచ్చిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆ తర్వాత మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా ముందు తన ఆవేదనను వెళ్లగక్కారు. పార్టీలో కొందరి వ్యవహార శైలిపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కావాలనే తనను లక్ష్యంగా చేసుకుని.. కొందరు తనతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.

ఈ సందర్భంగా రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో బీజేపీ పార్టీ అనుసరిస్తున్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను చంద్రశేఖర్ తివారీని కలిస్తే.. ఆయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును కలవమంటున్నారని చెప్పారు. దీంతో తాను వెళ్లి రామచందర్ రావును కలిస్తే.. ఆయన అభయ్ పాటిల్‌ను కలవమంటున్నారని.. ఇలా ఒకరి దగ్గరికి వెళ్తే.. వాళ్లు మరొకరి పేరు చెబుతున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుల తీరు, పార్టీ కార్యక్రమాల్లో నెలకొన్న సమన్వయం లేకపోవడంతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

మరోవైపు.. ఇటీవలె కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. సొంత పార్టీ కార్యకర్తలపైనే ఆయన రెడ్డి మండిపడ్డారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెళ్తుండగా.. అక్కడికి చేరుకున్న ఓ నాయకుడు.. 'మీకు బీజేపీ కార్యకర్తలు అవసరం లేదా' అని ప్రశ్నించాడు. దానికి బదులుచ్చిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. తనకు కార్యకర్తలతో పనిలేదని సమాధానం ఇవ్వడంతో అక్కడ ఉన్నవారంతా షాక్ అయ్యారు. బీజేపీ కార్యకర్తల విషయంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ చక్కర్లు కొట్టడంతో సంచలనం రేపింది. తాజాగా మరోసారి.. పార్టీ నేతలపైనే కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో.. ఆయన కమలం పార్టీలో పొసగలేకపోతున్నారనే చర్చ జరుగుతోంది.



# జమ్మూలో అతివృష్టి..ఎక్కడికక్కడే విరిగిపడుతున్న కొండచరియలు



జమ్మూ కాశ్మీర్‌లో కురిసిన అతివృష్టి, వరదలు, కొండచరియల విరిగిపడటం తీవ్ర విషాదానికి దారితీసింది. దోడా జిల్లాలో మేఘవిస్ఫోటం కారణంగా కనీసం నలుగురు ప్రాణాలు కోల్పోగా, అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఒక ఇంటి కూలిపోవ డంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయారు. వైష్ణోదేవి ఆలయం మార్గంలోని అర్ధక్వారిలో కొండచరియలు విరిగిపడటంతో పలువురు భక్తులు గాయపడి, కొందరు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.

**రహదారులు, రైలు మార్గాలు నిలిచిపోయిన పరిస్థితి**

భారీ వర్షాలతో దోడా-కిష్త్వార్‌ను కలిపే జాతీయ రహదారి NH-244 దెబ్బతింది. రాంబన్ జిల్లాలో రాళ్లు జారిపడటంతో శ్రీనగర్-జమ్మూ జాతీయ రహదారి మూసివేయబడింది. సింథన్ టాప్, జోజిలా పాస్ వద్ద కురిసిన వర్షం, మంచు కారణంగా ప్రధాన మార్గాలు దెబ్బతిన్నాయి. దీంతో వందే భారత్ ఎక్స్‌ప్రెస్, శ్రీశక్తి ఎక్స్‌ప్రెస్, హేమకుంట్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు అనేక రైళు రద్దయ్యాయి. అర్ధక్వారిలో భక్తులు గాయపడటంతో శ్రీమాత వైష్ణోదేవి ఆలయ బోర్డు స్పందిస్తూ, రక్షణ చర్యలు వేగంగా జరుగుతున్నాయని తెలిపింది. యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు.

**ప్రభుత్వం చర్యలు, ప్రజలకు హెచ్చరికలు**

ప్రస్తుత పరిస్థితిని జమ్మూ కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా అత్యంత తీవ్రమైనదిగా పేర్కొన్నారు. పరిస్థితిని సమీక్షించడానికి తాను జమ్మూకి వెళ్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లకు అత్యవసర పునరుద్ధరణ పనుల కోసం అదనపు నిధులు విడుదల చేశారు. టావి,రవి నదులు ప్రమాద స్థాయిని దాటడంతో అనేక ప్రాంతాలు మునిగిపోయాయి. కఠువా జిల్లాలో రవి నది కరకట్టలు దాటి లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. అధికారులు ప్రజలను నది తీరాలకు దూరంగా ఉండాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ లో కుండపోత వర్షాలు



గత కొన్ని రోజులుగా ఉత్తర భారతదేశంలో కురుస్తున్న కుండపోత వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా జమ్మూ-కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రావి, బియాస్, సట్లేజ్, చినాబ్ వంటి ప్రధాన నదులు ఉగ్రరూపం దాల్చి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

**పాకిస్థాన్‌కు భారత్ అలెర్ట్**

నదుల్లో నీటి ప్రవాహం ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో జమ్మూ-కశ్మీర్‌లోని బగ్లిహార్ పవర్ ప్రాజెక్టు, సలాల్ ప్రాజెక్టు గేట్లను ఎప్పుడైనా ఎత్తే అవకాశముందని అధికారులు తెలిపారు. దీనిపై భారత్ ఇప్పటికే పొరుగు దేశమైన పాకిస్థాన్‌ను అలెర్ట్ చేసింది. వరద నీరు పాకిస్థాన్‌లోకి ప్రవహించే అవకాశం ఉన్నందున, ఆ దేశానికి ముందుగానే సమాచారం అందించింది. ఈ చర్య రెండు దేశాల మధ్య జల నిర్వహణ సహకారాన్ని సూచిస్తుంది.

**ప్రాణ, ఆస్తి నష్టం**

ఈ వరదల కారణంగా జమ్మూ-కశ్మీర్లోని దోడా జిల్లాలో నలుగురు మరణించారు. అనేక ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు ధ్వంసమయ్యాయి. దీంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. సహాయక బృందాలు వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపడుతోంది. ఈ విపత్కర పరిస్థితుల నుంచి ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది.

# మనకు కూరగాయలు కావాలంటే ఇతర రాష్ట్రాలే దిక్కు?



రాష్ట్రంలో వినియోగించే కూరగాయలకు సంబంధించి ఉద్యాన శాఖ వైఫల్యంతో ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది. జనాభా అవసరాలకు తగినట్లుగా రాష్ట్రంలో కూరగాయల సాగు జరగడం లేదు. రాష్ట్రంలో కొరత ఉన్న కూరగాయలను ప్రోత్సహించి, వాటిని సాగు చేయించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారు. ఫలితంగా రాష్ట్ర అవసరాల్లో 60 శాతం ఇతర రాష్ట్రాల నుండే దిగుమతి చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో కూరగాయల సాగు చేసేందుకు ప్రోత్సాహం లేక, తగిన సమాచారం, సలహాలు ఇచ్చేవారు లేక వాటి సాగు పట్ల రైతాంగం పెద్దగా ఆసక్తి చూపడం లేదు. చివరకు పచ్చి మిర్చికి కూడా ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అగత్యం ఏర్పడింది.

**తెలంగాణలో కూరగాయల కొరత: ధరలు పెరుగుదలపై ఆందోళన**

రాష్ట్ర వ్యాప్తంగా 3.10 లక్షల ఎకరాల్లో కూరగాయల సాగు అవుతున్నట్లు ఉద్యాన శాఖ లెక్కలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రంలో ఏడాదికి 42 లక్షల టన్నుల కూరగాయలు అవసరం కాగా 23 లక్షల టన్నులు మాత్రమే సాగవుతోంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 19 లక్షల టన్నుల కూరగాయల కొరత ఏర్పడుతోంది. ఫలితంగా పంటలు అధికంగా పండే తెలంగాణలో ప్రస్తుతం కాయగూరలు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. వేసవిలో అన్ సీజన్లో 60 శాతం నుండి 70 శాతం కూరగాయలు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి అవుతున్నాయి. సాగు ఎక్కువగా జరిగే అక్టోబరు నుండి మార్చి వరకూ మాత్రమే 50 శాతం కూరగాయలు దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్ర నుండి క్యాలీఫ్లవర్, రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ నుండి టమోటాలు, ఉత్తరప్రదేశ్ నుండి పచ్చిమిర్చి తెలంగాణ రాష్ట్రంలోకి వస్తోంది. శ్రీలంకలో సంక్షోభం కారణంగా ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి ఆ దేశానికి టమోటాలు, ఇతర కూరగాయలు సరఫరా అవుతుండడంతో తెలంగాణలో కూరగాయల ధరలు భారీగా పెరిగినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు.

**టమోటా, కూరగాయల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి**

ఇందులో భాగంగా జైపూర్ నుండి టమోటాలు, ఉత్తరప్రదేశ్లోని సంబాల్ మార్కెట్ నుండి పశ్చిమిర్చి, మహారాష్ట్ర నుండి క్యాలీఫ్లవర్ హైదరాదాబాద్ సహా తెలంగాణలోని పలు పట్టణాలకు వచ్చినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూరగాయల ధరలు గత నెలతో పోలిస్తే చెప్పకోదగ్గ స్థాయిలో పెరిగాయి. నెల క్రితం కిలో 10 రూపాయలకు అమ్మిన టమోటా ప్రస్తుతం హైదరాబాద్లో క్వాలిటీని బట్టి 150 రూపాయలు పలుకుతోంది. బోడ కాకరకాయలు అయితే కిలో 400 రూపాయలు, మిర్చి 130 రూపాయలు, ఇక బీరకాయ, బెండకాయలు తదితర కూరగాయలు అన్నీ కిలోకు 60 రూపాయల పైబడి ధరలు పలుకుతున్నాయి. ఇక క్యాబేజీ విషయానికి వస్తే అన్ని రాష్ట్రాల నుండి హైదరాబాద్కు 1,650 క్వింటాళ్లు వస్తోంది. అయితే ఇటువంటి కూరగాయలను తెలంగాణలోనే పండించే అవకాశం ఉన్నా ఉద్యాన శాఖ నిర్లక్ష్యం కారణంగా ఇతర రాష్ట్రాలే దిక్కవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


**THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY. THIS IS NOT A PROSPECTUS ANNOUNCEMENT AND DOES NOT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE FOR UNITS OR SECURITIES. NOT FOR RELEASE, PUBLICATION OR DISTRIBUTION, DIRECTLY OR INDIRECTLY OUTSIDE INDIA.**

SNEHAA
Committed to Quality
SNEHAA ORGANICS

## SNEHAA ORGANICS LIMITED

**CIN: U24290TG2022PLC164443**

Our company was originally formed as partnership firm under the Indian Partnership Act, 1932 in the name and style of "M/s. Snehaa Pharma Chemicals", pursuant to a deed of partnership dated October 26, 2017. Further, "M/s Snehaa Pharma Chemicals" was converted from partnership firm to a Private Limited Company in the name of "Snehaa Organics Private Limited" vide Certificate of Incorporation dated July 05, 2022 issued by Registrar of Companies, Central Registration Centre, bearing CIN U24290TG2022PTC164443.Thereafter our Company was converted into a Public Limited Company pursuant of a special resolution passed by the members of our Company at the Extra Ordinary General Meeting held on December 18, 2024. A fresh Certificate of Incorporation consequent to conversion was issued on January 07, 2025 by the Registrar of Companies, CPC, Manesar Haryana and consequently the name of our Company was changed from "Snehaa Organics Private Limited" to "Snehaa Organics Limited". The Company's Corporate Identification Number is U24290TG2022PLC164443. For further details of our company please refer to section titled "Our History and Certain Other Corporate Matters" beginning on page no. 238 of this Red Herring Prospectus.

**Registered Office:** Plot No 290 & 291, Dulapally Adjacent to Ida Jeedimetla, Quthbullapur, Rangareddi, Hyderabad, Telangana- 500055
**Telephone No.**: +91 9303553800; **Website**: https://snehaaorganics.com/ **E-Mail**: info.snehaapharma@gmail.com
**Company Secretary and Compliance Officer:** Ms. Poonam Jain;

***PROMOTERS OF THE COMPANY: MR. NANDIGALA VENKATA SAI HARISH, MR. NANDIGALA VENKATA SAI KIRAN AND MS. SAMHITHA REDDY TERA***

**NOTICE TO THE INVESTORS: CORRIGENDUM TO RED HERRING PROSPECTUS DATED AUGUST 21, 2025 AND PRE ISSUE ADVERTISEMENT DATED AUGUST 21ST, 2025**

**INITIAL PUBLIC ISSUE OF 26,79,000 EQUITY SHARES OF FACE VALUE RS. 10/- EACH OF SNEHAA ORGANICS LIMITED. ("SNEHAA" OR THE "COMPANY" OR THE "ISSUER") FOR CASH AT A PRICE OF RS. [●]/-PER EQUITY SHARE ("ISSUE PRICE") INCLUDING A SHARE PREMIUM OF [●]/- PER EQUITY SHARE), AGGREGATING TO RS. [●] LAHKS ("THE ISSUE"), OUT OF WHICH, 1,34,000 EQUITY SHARES OF FACE VALUE OF RS. 10/- EACH FOR CASH AT A PRICE OF RS. [●]/- PER EQUITY SHARE AGGREGATING TO RS. [●] LAKHS WILL BE RESERVED FOR SUBSCRIPTION BY MARKET MAKER ("MARKET MAKER RESERVATION PORTION"). THE ISSUE LESS THE MARKET MAKER RESERVATION PORTION I.E. ISSUE OF 25,45,000 EQUITY SHARES OF FACE VALUE OF RS. 10/- EACH AT AN ISSUE PRICE OF RS. [●]/- PER EQUITY SHARE AGGREGATING TO RS. [●] LAKHS IS HEREINAFTER REFERRED TO AS THE "NET ISSUE". THE ISSUE AND THE NET ISSUE WILL CONSTITUTE 26.32%AND 25%, RESPECTIVELY OF THE POST ISSUE PAID UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY. FOR FURTHER DETAILS, KINDLY REFER TO CHAPTER TITILED "TERMS OF THE ISSUE" BEGINNING ON PAGE NO. 365 OF THIS RED HERRING PROSPECTUS.**

**Price Band: Rs. 115.00 to Rs. 122.00 Per Equity Shares of Face Value of Rs. 10 each**

This Corrigendum refers to the Red Herring Prospectus dated August 21, 2025, filed with the Registrar of Companies, Hyderabad as well as the Pre-Issue Advertisement/Price Band Advertisement, both dated August 21, 2025, and published on August 22, 2025 (collectively referred to as the "Pre-Issue Advertisement") in all editions of *Business Standard* (in English and Hindi) and in the *Mega Jyothi* newspaper (Telangana edition).

**Potential Bidders may note the following**

1. The Cover page" beginning on page 01 of the Red Herring Prospectus has been updated.
2. The Chapter titled "General Information" beginning on page 76 of the Red Herring Prospectus has been updated.
3. The Chapter titled "Term of the Issue" beginning on page 365 of the Red Herring Prospectus has been updated.

There is **no Anchor Investor** for this issue; therefore, Anchor Investor bidding is **not applicable**. In respect to the changes please read the following as final and read the same with RHP.

**COVER PAGE**

| OFFER PROGRAMME | BID/ISSUE OPENS ON: August 29, 2025 | BID/ISSUE CLOSES ON: September 02, 2025 |
|---|---|---|

*Our Company in consultation with the BRLM, consider closing the Bid/Issue Period for QIBs one Working Day prior to the Bid/Issue Closing Date, in accordance with the SEBI ICDR Regulations.*

**SECTION IV - INTRODUCTION**
**GENERAL INFORMATION**
**BID ISSUE PROGRAMME**

For an illustration of the Book Building Process and the price discovery process, please refer to the chapter titled "Issue Procedure" on page 376 of this Red Herring Prospectus.
Bid/ Issue Program:

| Event | Indicative Dates |
|---|---|
| Anchor open/Close Date | Not Applicable |
| Bid/ Issue Opening Date | Friday, August 29, 2025 |
| Bid/ Issue Closing Date | Tuesday, September 02, 2025 |
| Finalization of Basis of Allotment with the Designated Stock Exchange | Wednesday, September 03, 2025 |
| Initiation of Allotment / Refunds / Unblocking of Funds from ASBA Account or UPI ID linked bank account | Thursday, September 04, 2025 |
| Credit of Equity Shares to Demat accounts of Allottees | Thursday, September 04, 2025 |
| Commencement of trading of the Equity Shares on the Stock Exchange | Friday, September 05, 2025 |

**SECTION VIII – ISSUE INFORMATION**
**TERMS OF THE ISSUE**
**PERIOD OF SUBSCRIPTION LIST OF THE PUBLIC ISSUE**

| Event | Indicative Date |
|---|---|
| Anchor Opening/Closing Date | Not applicable |
| Offer Opening Date | Friday, August 29, 2025 |
| Offer Closing Date | Tuesday, September 02, 2025 |
| Finalization of Basis of Allotment with the Designated Stock Exchange | Wednesday, September 03, 2025 |
| Initiation of Allotment / Refunds / Unblocking of Funds from ASBA Account or UPI ID linked bank account | Thursday, September 04, 2025 |
| Credit of Equity Shares to Demat Accounts of Allottees | Thursday, September 04, 2025 |
| Commencement of trading of the Equity Shares on the Stock Exchange | Friday, September 05, 2025 |

**The Pre-Issue Advertisement published on August 22, 2025, should be read in conjunction with this corrigendum. Specifically investors are advised to note the clarification under the section "Allocation of the Issue" as there is no Anchor Investor, and thus the Anchor Investor bidding date is not applicable.**

**LEAD MANAGER**

Fasttrack Finsec
Category-I Merchant Banker

**FAST TRACK FINSEC PRIVATE LIMITED**
**SEBI Registration No**. INM000012500
Office No. V-116,1st Floor, New Delhi House, 27, Barakhamba Road, New Delhi - 110001 IN
**Tel No.**: +91-11-43029809
**Contact Person**: Ms. Sakshi
**Email**: mb@ftfinsec.com; investor@ftfinsec.com
**Website**: www.ftfinsec.com

**REGISTRAR TO THE ISSUE**

Skyline Towards Excellence
Financial Services Pvt. Ltd.

**SKYLINE FINANCIAL SERVICES PRIVATE LIMITED**
**SEBI Registration No.:** INR000003241
D-153 A, 1st Floor, Okhla Industrial Area, Phase - I, New Delhi-110020
**Tel No**: +91-11-40450193-97; **Fax No**: +91-11-26812683
**Contact Person**: Mr. Anuj Rana
**Email**: ipo@skylinerta.com **Website**: www.skylinerta.com

**OFFER PROGRAMME**

| BID/ISSUE OPENS ON: August 29, 2025 | BID/ISSUE CLOSES ON: September 02, 2025 |
|---|---|

*Our Company in consultation with the BRLM, consider closing the Bid/Issue Period for QIBs one Working Day prior to the Bid/Issue Closing Date, in accordance with the SEBI ICDR Regulations.*

**For Snehaa Organics Limited**
**Sd/-**
**Poonam Jain**
**Company Secretary and Compliance officer**

**Date: - August 26, 2025**
**Place: - Hyderabad**